

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





శుక్రవారం, ఫిబ్రవరి 6 , 2026 పేజీలు: 5


### 10వ తరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో

# రాణించాలి


**- ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధ్యం : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి బ్యూరో )** : పదవ తరగతి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా కష్టపడి చదివి, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. గురువారం అంబేద్కర్ కళాభవన్‌లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్‌సి సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల కోసం నిర్వహించిన వార్షిక పరీక్షలపై ప్రేరణ, అవగాహన తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వారు పరీక్షలకు ఎలా సిద్ధమవుతున్నారో అడిగి తెలుసుకున్నారు. పరీక్షలంటే భయం సహజమేనని, అయితే భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. ఆత్మవిశ్వాసంతో, క్రమబద్ధంగా చదివితే ఎస్ఎస్‌సీ పరీక్షలను సులభంగా

### చతుర్ముఖ పోటీలో చక్రం

# తిప్పేదెవరు..?




**- 24వ డివిజన్‌లో హోరాహోరీ పోరు...**

**- హస్తం - గులాబీ - కమలం మధ్య రెబెల్**

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల వేడి 24వ డివిజన్‌లో ఉత్కంఠభరితంగా మారింది. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలోకి దిగడంతో ఇక్కడ చతుర్ముఖ పోటీ నెలకొంది.

### మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే అధికార పార్టీకి

# ఓటు వేయండి

**-మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్**

**-ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన సంపత్ కుమార్**




**,ఐజా (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 05:**
అలంపూర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి మున్సిపాలిటీలో మువ్వన్నెల కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం అయిజ మున్సిపాలిటీ వేదికగా అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు సంపత్ కుమార్
మహిళలు కాంగ్రెస్ శ్రేణులు,బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఐజ మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభకు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి ఎస్.ఏ.సంపత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సంపత్ కుమార్ మాట్లాడుతూ..
మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రచారం జోరందుకొని ముందుకు పోతున్న సందర్భంలో

# చేరికలపైనే దృష్టి



- వలసలను ప్రోత్సహిస్తున్న వివిధ పార్టీల నాయకులు
- ద్వితీయశ్రేణి నాయకులను చేర్చుకునేందుకు ఆరాటం
- వారిపైనే ఆధారపడుతున్న అభ్యర్థులు



# చేరికలపైనే దృష్టి

**నిజామాబాద్, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి):**
మునిసిపల్ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ వివిధ పార్టీల నేతలు చేరికలపై ప్రధానంగా దృష్టిసా రిస్తున్నారు. చేరికలను ఓట్లుగా మార్చుకొనే ఎత్తుగడతో వివిధ పార్టీల నుంచి విరివిగా వలసలను ప్రోత్సహిస్తున్నారు. దీంతో ఒక పార్టీ నుంచి మరో పార్టీలో చేరే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు ఈ ఒరవడిని అవలంభిస్తున్నాయి. వివిధ మునిసిపాలిటీ పరిధిలో ద్వితీయశ్రేణి నాయకులను చేరదీయడం ద్వారా ఎన్నికల్లో తమ బలం పెంచుకొనేందుకు ముఖ్య నాయకులు ఆరాటపడుతున్నారు.

**– మచ్చిక చేసుకునే యత్నం...**

మునిసిపల్ ఎన్నికల్లో ఎక్కువ సంఖ్యలో వార్డులను కైవసం చేసుకునేందుకు వివిధ పార్టీల నాయకులు అన్ని దారులూ వెతుక్కుంటున్నారు. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. వార్డుల వారీగా కొందరు చోటామోటా నాయకులను ఎంపిక చేసుకుంటున్న అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే బాధ్యతలను వారికి అప్పగిస్తున్నారు. దీంతో వార్డుల వారీగా నాయకులు డిమాండ్ చేసినంత ఇవ్వకతప్పని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతానికి

వార్డుల వారీగా దావత్‌లు ప్రారంభం కాగా, ఎన్నికలకు ఒక రోజు ముందు పెద్ద మొత్తంలో నగదు, మద్యం పంపిణీకి ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇంటికో క్వార్టర్ బాటిల్ చొప్పున మద్యం పంపిణీ చేసేందుకు రంగం సిద్ధంకాగా, గ్రూపుల వారీగా సభ్యులు కోరే సామగ్రి ఇవ్వడానికి అభ్యర్థులు అంగీకరిస్తున్నారు.

ప్రధాన పార్టీల్లో నెలకొన్న పోటీని కొందరు ద్వితీయశ్రేణి నాయకులు అవకాశంగా మల్చుకుంటున్నారు. పార్టీలతో సంబంధం లేకుండా డిమాండ్ల పేరిట అందినకాడికి దండుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ప్రధాన పార్టీలు మద్దతునిస్తున్న పలువురు అభ్యర్థులు అయోమయానికి గురవుతున్నారు. తమ పరిధిలో ఇంతమంది ఓటర్లు ఉంటారని, వారిని మచ్చిక చేసుకునేందుకు ఇంతమొత్తం కావాలంటూ అభ్యర్థులపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. అలాగైతేనే పార్టీ మారతామంటూ అల్టిమేటం జారీ చేస్తున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ఇలా ఒక పార్టీ కాకుండా పోటీలో ఉన్న అన్ని ప్రధానపార్టీల మద్దతున్న అభ్యర్థులకు ఇదే పరిస్థితులు ఎదురవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్యాకేజీలు మాట్లాడుకుంటూ ఓట్లు వేయిస్తామనే హామీ ఇస్తుండటంతో విపరీతమైన పోటీ ఎదుర్కొంటున్న అభ్యర్థులు తప్పనిసరి పరిస్థితుల్లో వారి వలలో చిక్కుకుంటున్నారు.

– ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న పార్టీలు....

మునిసిపల్ ఎన్నికల్లో పెద్దమొత్తంలో డబ్బుల పంపిణీకి తెరలేచినట్లు తెలుస్తోంది. కార్పొరేటర్/ కౌన్సిలర్ అభ్యర్థులు కొన్ని చోట్ల రూ. 30 లక్షల నుంచి రూ. 50 లక్షల వరకు వెచ్చించేందుకూ సిద్ధపడుతున్నట్లు సమాచారం. ద్వితీయస్థాయి నాయకులకు నిత్యం దావత్‌లు ఏర్పాటు చేయడంతోపాటు ఓటర్లకు అందజేసేందుకు పెద్ద మొత్తంలో ఖర్చు చేసేందుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లు మద్దతిస్తున్న అభ్యర్థులు ఈ దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు మునిసిపల్ ఎన్నికలను అధికార పార్టీ కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్ష పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్‌లు కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో తమ పార్టీ మద్దతునిస్తున్న అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఆయా పార్టీల ముఖ్య నేతలు సైతం డబ్బులు వెదజల్లడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీలైనన్ని వార్డులను తమ ఖాతాల్లో వేసేకోవడానికి ప్రధాన పార్టీల నేతలు అలుపెరుగని విధంగా కృషి చేస్తున్నారు.

# చతుర్ముఖ పోటీలో చక్రం
# తిప్పేదెవరు..?

అయితే క్షేత్రస్థాయి పరిస్థితులు గమనిస్తే కాంగ్రెస్ అభ్యర్థి గుమ్మడాల రాధకు గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.
ఈ డివిజన్ నుంచి గుమ్మడాల రాధ (కాంగ్రెస్), పోతుల అనంత దేవి (బీఆర్ఎస్), జ్యోతి (బీజేపీ), జకీరా బేగం (స్వతంత్ర) పోటీలో ఉన్నారు. ప్రతి అభ్యర్థి తమదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గుమ్మడాల రాధకు ప్రత్యేకంగా ప్రజాభిమానం కనిపిస్తోంది. సీనియర్ జర్నలిస్ట్, జర్నలిస్ట్ సంఘ నేత గోవర్ధన్ గౌడ్ సతీమణిగా ఆమెకు డివిజన్‌లో మంచి గుర్తింపు ఉంది. కాలనీ సమస్యలపై గోవర్ధన్ గౌడ్‌కు ఉన్న అవగాహన, ప్రజలతో ఉన్న సత్సంబంధాలు రాధకు కొండంత బలం కల్పిస్తున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని ఆమె హామీ ఇస్తున్నారు. అదే సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు కూడా ఆమెకు అనుకూల వాతావరణం సృష్టిస్తున్నాయి. స్థానికంగా పార్టీ క్యాడర్ బలం, మహిళల మద్దతు, యువత ఆదరణ రాధకు ప్లస్ పాయింట్లుగా మారుతున్నాయి.



ఇక కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా జకీరా బేగం బరిలో ఉండటం పోటీని మరింత ఆసక్తికరంగా మార్చింది. మైనారిటీ ఓట్లలో చీలిక ఎవరికి లాభిస్తుందనే చర్చ నడుస్తున్నప్పటికీ, అభివృద్ధి చేయగల అభ్యర్థినే ఎన్నుకోవాలన్న భావన ఓటర్లలో కనిపిస్తోంది.మొత్తంగా 24వ డివిజన్‌లో హస్తం--గులాబీ--కమలం మధ్య త్రిముఖ పోటీ సాగుతుండగా, కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా బరిలో దిగిన జకిరా బేగం పోటీతో చతుర్ముఖ సమరం కొనసాగుతుంది. ఎన్నికల ఫలితం ఎటువైపు మలుపుతిరుగుతుందో, ఎవరు చక్రం తిప్పుతారో అని ఆసక్తిగా మారింది.

## 10వ తరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో
# రాణించాలి

ఉత్తీర్ణత సాధించవచ్చని తెలిపారు.
కేవలం పాస్ కావడం లక్ష్యంగా కాకుండా అత్యధిక మార్కులు సాధించాలనే ధ్యేయంతో చదవాలని సూచించారు. ఈ కీలక సమయంలో సమయాన్ని వృథా చేయకుండా ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గణితం, ఫిజిక్స్, హిందీ వంటి కఠినమైన సబ్జెక్టులను ప్రణాళికతో చదవాలని, మాక్ టెస్టులు, ప్రాక్టీస్ పేపర్లు సాధన చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. హిందీ నేర్చుకోవడం కష్టం కాదని, నిరంతర అభ్యాసంతో సులభంగా సాధ్యమని పేర్కొన్నారు. మాతృభాషపై పట్టు ఉన్నవారు ఇతర భాషలను కూడా నేర్చుకోవచ్చని తెలిపారు. తాను కూడా స్పానిష్ భాష నేర్చుకోవాలనే ఆసక్తి కలిగి ఉన్నానని ఉదాహరణగా చెప్పారు.మొబైల్ ఫోన్లలో రీల్స్, వినోదాలకు సమయం వృథా చేయకుండా చదువుకు ఉపయోగపడే యాప్‌లను వినియోగించాలని సూచించారు. తల్లిదండ్రులు కష్టపడి పిల్లలను హాస్టళ్లలో చేర్పిస్తున్నారని, వారి ఆశలను నెరవేర్చే బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు.మంచి పోషకాహారం తీసుకోవడం, మధ్య మధ్యలో విరామం తీసుకోవడం, శారీరక వ్యాయామం, యోగా, ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత పెరుగుతుందని చెప్పారు. పరీక్షల సమయంలో ప్రశ్నపత్రాన్ని పూర్తిగా చదివి తెలిసిన ప్రశ్నలను ముందుగా రాయాలని, దీంతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిణి సునీత, సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సుదర్శన్, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే
## అధికార పార్టీకి ఓటు వేయండి

ఐజ మున్సిపాలిటీలోని 20 వార్డుల ప్రజల యొక్క ఆశీర్వాదం రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉండాలని ఏర్పాటుచేసిన ఈ ఆశీర్వాద సభకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ.ఐజ మండలం కూతవేటు దూరంలో ఉన్న చిన్న తాండ్రపాడు గ్రామంలో పుట్టి ఇంత ఎత్తుకు ఎదిగినందుకు గర్వపడుతున్నానని ఐజ పట్టణ ప్రజల రుణం తీర్చుకునే అవకాశం నాకు దొరికినందుకు సంతోష పడుతున్నానని సంపత్ కుమార్ తెలిపారు.సోదర సోదరీమణులు అందరూ ఓటు వేసే ముందు ఎలాంటి ప్రలోభాలకు లోనవ్వక నీ అత్యద్భుత జీవితాన్ని నీ పిల్లల భవిష్యత్తు కొరకు 1000 రూపాయలకు,మందు బాటిల్లకు,చికెన్ కవర్లకు, కూల్ డ్రింకులకు లొంగి ఓటు వేసినట్లయితే మీ అభివృద్ధిని మీరే దూరం చేసుకున్న వారు అవుతారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఏ ఒక్కరు కూడా ఎలాంటి మచ్చలేని వ్యక్తులు ప్రజా సేవ నేపధ్యం ఉన్నవారు ఉన్నారు.బిఆర్ఎస్ పార్టీలో అరాచకం చేసిన వారు ఐజాను దోచుకు తిన్నవారు ప్రజల రక్తాన్ని తాగిన వారు అవతలి వైపు ఉన్నారు కనుక ప్రజలు ఆలోచనతో విజ్ఞతతో ఓటు వేయాలని ఓటర్లను కోరారు.ఐజాను అభివృద్ధి చేయమని చైర్మన్ పదవిని ఇస్తే అక్రమం చేసి జైలుకుపోయిన నేపథ్యం బిఆర్ఎస్ పార్టీ వాళ్లదిఈ ఎన్నికలో ఎవరు ప్రజల పక్షాన నిలబడతారు ఎవరు మచ్చలేని నాయకులు రాజకీయ అనుభవం ఉన్న నాయకులు ఎవరు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నాయకులు అన్నది ఆలోచించి ప్రజలు ఓటు వేయాలని సంపత్ కుమార్ కోరారు. ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే ఒక్కరోజైనా మీ ముందుకు వచ్చి మంచి పనులు చేసినారా ఆలోచన చేయండి.నాకు మన ముఖ్యమంత్రి ఒక హామీ ఇచ్చారు సంపత్ కుమార్ నువ్వు ఓడిపోయినప్పటికీ అలంపూర్ నియోజకవర్గంతో పాటు జోగులాంబ గద్వాల జిల్లా కూడా నీ పరిధిలోనే ఉంటుందని మనోధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడుపుతున్న తరుణంలో ఈ అవకాశం భగవంతుడే ఇచ్చాడనుకుని నా జిల్లా ప్రజల అభివృద్ధి కోసం ముందుకు నడుస్తానని మాటిస్తూ నీ జిల్లాకు అండగా ఉంటామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాకు మాట ఇచ్చారని సంపత్ కుమార్ ఈ తెలిపారు.ఈకార్యక్రమంలో సంపత్ కుమార్ తో పాటు ఐజ పట్టణ ముఖ్య నాయకులు మరియు 20 వార్డులో పోటీ చేస్తున్న అభ్యర్థులు మరియు మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.





## మీ బిడ్డ నై వస్తున్న ఆశీర్వదించండి
### ప్రచారంలో దూసుకుపోతున్న 11వ వార్డ్ అభ్యర్థి చింత రవి

కల్వకుర్తి,ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి )
టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మీ బిడ్డ నై వస్తున్న నన్ను ఆశీర్వదించాలని ప్రచారంలో దూసుకుపోతున్న చింత రవి బుధవారం 11వ వార్డులో మాజీ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, తో కలిసి అవార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని మీకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని వార్డులో సమస్యలు పరిష్కరిస్తానన్నారు. మీకు చేవ సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ఓటర్లని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎముక జంగయ్య, మాజీ ఉపసర్పంచ్ పాండు, వార్డు సభ్యులు నరేష్, కిషోర్, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండే కార్పొరేటర్‌గా సేవ చేస్తా.!

## 28వ డివిజన్‌లో అయేషా తహేసిన్ ఇంటింటి ప్రచారం



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 5 : ( ప్రజా జ్యోతి )**
మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న అయేషా తహేసిన్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఆమె భర్త ఎం.డి. ఇర్షద్, కుటుంబ సభ్యులు, అనుచరులతో కలిసి డివిజన్‌లోని పలు కాలనీలు, వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను నేరుగా కలుసుకుంటూ మద్దతు కోరుతున్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుంటూ తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలపై స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను శ్రద్ధగా విన్నారు. సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అయేషా తహేసిన్ మాట్లాడుతూ పార్టీల రాజకీయాలకు అతీతంగా ప్రజల సంక్షేమం, డివిజన్ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి గుర్తైన 'గ్యాస్ స్టవ్' గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. గెలిస్తే ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే కార్పొరేటర్‌గా పనిచేస్తూ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని చెప్పారు. ఎం.డి. ఇర్షద్ మాట్లాడుతూ ప్రజల నమ్మకమే తమకు ప్రధాన బలమని, నిజాయితీతో సేవ చేయాలనే ఉద్దేశంతోనే అయేషా తహేసిన్ ఎన్నికల బరిలో నిలిచారని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తే 28వ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని తెలిపారు.

కుటుంబ సభ్యులతో కలిసి ప్రజల మధ్యే ఉండి ప్రచారం నిర్వహించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రచారానికి ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోందని, గ్యాస్ స్టవ్ గుర్తుకు మద్దతు పెరుగుతోందని ప్రచార బృందం వెల్లడించింది.

# బ్యాటరీ టార్చ్ గుర్తుతో ప్రజల ముందుకు గౌసియా బేగం

- 28వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం
- సమస్యల పరిష్కారమే ధ్యేయం...
- అందుబాటులో ఉండే కార్పొరేటర్‌గా సేవలందిస్తానని హామీ



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 5 : ( ప్రజా జ్యోతి )**
మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గౌసియా బేగం ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. భర్త ఎం.డి. జమీల్‌తో పాటు కుటుంబ సభ్యులు, మద్దతుదారులతో కలిసి డివిజన్‌లోని పలు కాలనీలు, వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుసుకుని మద్దతు కోరుతున్నారు. ప్రచారంలో భాగంగా గౌసియా బేగం ప్రజలను నేరుగా కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాల సమస్యలపై స్థానికులు వ్యక్తం చేసిన ఆవేదనలను శ్రద్ధగా విన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి గుర్తైన 'బ్యాటరీ టార్చ్' గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని 28వ డివిజన్ ఓటర్లను కోరారు. గెలిస్తే ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండి కార్పొరేటర్‌గా పనిచేస్తూ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎం.డి. జమీల్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసమే తమ బలం అని, డివిజన్ అభివృద్ధి కోసం నిజాయితీతో సేవ చేయాలనే సంకల్పంతోనే గౌసియా బేగం ఎన్నికల బరిలో నిలిచారని తెలిపారు. ప్రజల మద్దతుతో విజయం సాధిస్తే 28వ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని అన్నారు.

ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి సానుకూల స్పందన లభిస్తోందని ప్రచార బృందం వెల్లడించింది. ప్రజల మధ్యే ఉండి ప్రచారం నిర్వహిస్తున్న గౌసియా బేగం తీరు డివిజన్‌లో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

# యూరియా బుకింగ్ యాప్‌తో రైతులకు సౌలభ్యం

- ఇంటి నుంచే ఎరువుల బుకింగ్
- 63 వేల మందికి పైగా రైతులు వినియోగం : జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
రైతులు యూరియా కోసం ఎరువుల దుకాణాల వద్ద బారులు తీరకుండా సులభంగా పొందేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్‌పై అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ గురువారం దేవరకద్ర మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యూరియా విక్రయాలు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారానే నిర్వహిస్తున్నామని తెలిపారు. యూరియా కొనుగోలు చేయాలనుకునే రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి యూరియా బుకింగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని తమ మొబైల్ నంబర్‌తో లాగిన్ కావాలని సూచించారు. పట్టాదారు పాస్‌పుస్తకం వివరాలు నమోదు చేసి ఓటీపీ ద్వారా ధృవీకరణ పూర్తిచేసి, ఈ సీజన్‌లో వేయబోయే పంట వివరాలను నమోదు చేస్తే యూరియా అర్హత వివరాలు యాప్‌లో కనిపిస్తాయని వివరించారు. తదుపరి ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్షన్ ఎంచుకుంటే జిల్లాలో ఎక్కడ యూరియా అందుబాటులో ఉందో రైతులకు స్పష్టంగా చూపిస్తుందని చెప్పారు. రైతులు తమకు దగ్గరలో ఉన్న మండలం, డీలర్‌ను ఎంపిక చేసుకుని ముందుగానే బుక్ చేసుకునే సదుపాయం ఉందన్నారు. దీంతో ఎరువుల దుకాణాల వద్ద వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, ఇంటి వద్ద నుంచే బుక్ చేసుకుని 24 గంటల్లో యూరియా కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించిందని తెలిపారు. జిల్లాలో యాప్ ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు 63,430 మంది రైతులు 2,30,471 యూరియా బస్తాలను బుక్ చేసుకుని కొనుగోలు చేశారని వెంకటేష్ వెల్లడించారు. గురువారం నాటికి (05-02-2026) ఇంకా 11,892 యూరియా బస్తాలు రైతులు బుక్ చేసుకునేందుకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

రైతులు ఈ సదుపాయాన్ని పూర్తిగా వినియోగించుకుని సమయాన్ని ఆదా చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.



## ప్రభుత్వ భూమిని అక్రమంగా మైనింగ్ చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు

**-అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి**

**-కర్రలతో దాడి ఆసుపత్రి లో బాధితుడు**



**గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 05:**
జోగులాంబ గద్వాల జిల్లా దరూర్ మండలం భీంపురం గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు ప్రభుత్వ భూమిని అక్రమంగా మైనింగ్ చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ గ్రామస్థులు ఆరోపణ. 9 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టాలు చేసుకుని రాళ్లు మట్టి మొరం తరలిస్తున్న వ్యక్తులను ప్రశ్నించడంపై దాడి గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్సచింత రేవుల శివారు సర్వే నెంబర్ 378 లో 9 ఎకరాలు పొలంను పట్టగా మార్చుకొని గత నాలుగు రోజుల నుండి జేసీబీలు పెట్టి అందులో మట్టి రాళ్లు మొరం తరలిస్తున్నారు. ఇట్టి విషయాన్నీ ప్రశ్నించిన దయాకర్ అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన కోటి రెడ్డి, రఘుపతి, శివ, రాఘవేంద్ర, శ్రీధర్, వినోద్, జయన్న, అనిల్ అనే వ్యక్తులు కట్టెలతో రాళ్లతో దాడి చేసినట్లు బాధితుడు దయాకర్ తెలిపారు. కుటుంబ సభ్యులు ధరూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా పట్టించుకోవడం లేదంటూ కుటుంబ సభ్యులుఆరోపిస్తున్నారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు దాడి చేసిన వ్యక్తులపై ఎఫ్ఐఆర్ చేసమని విచారణ అనంతరం పూర్వపారాలను వివరించనున్నట్లు చరవాణి ద్వారా వెల్లడించారు. ఈ విషయంపై స్థానిక రెవిన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు, కల్పించుకొని గ్రామానికి చెందిన చెర్వు శిఖం కబ్జాకు గురి కాకుండా జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు. 472 సర్వే నెంబర్ లో 4.28 ఎకరాల ప్రభుత్వ భూమినీ సైతం చెరువు శిఖంను ఆక్రమించుకొని రాళ్లు మట్టి వేసిపుడుస్తున్నారనీ గ్రామస్థులు ఆరోపణ చేస్తున్నారు.

## అమ్మాయి పల్లిలో గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ

**చిన్నంబావి, ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండల కేంద్రంలోని అమ్మాయి పల్లి గ్రామానికి ఎట్టకేలకు సొంత గ్రామ పంచాయతీ భవనం. ఏళ్ల తరబడి భవనం లేక ఇబ్బందులు పడుతున్న గ్రామస్తుల కళ నెరవేరే దిశగా అడుగులు పడ్డాయి. నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి గురువారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్ ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి, భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సేకరించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద భవన నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. భూమి పూజ అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. అధికారులతో సమన్వయం చేసుకొని పనులు వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే గ్రామ ప్రజలకు గ్రామపంచాయతీ భవనాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాధవి మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మనీ, పీఆర్ ఏఈ మస్తాన్, వార్డు సభ్యులు మరియు నాయకులు వెంకటేశు, సుకుమారు, కవి, దర్గయ్య, నరేష్ గౌడ్, కిషన్ గౌడ్, సత్యారెడ్డి, డబ్బా నరసింహ, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కోయిలకొండలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

## – ఆసుపత్రి సేవలు, పాఠశాల భోజనం, రెవెన్యూ పెండింగ్‌లపై కఠిన ఆదేశాలు





**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**
కోయిలకొండ మండల పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ సేవల అమలు తీరును ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, చికిత్స పొందుతున్న రోగులు, గర్భిణీ స్త్రీలతో మాట్లాడి వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సంఖ్య, రోజువారీ ఓపీ, డెలివరీల వివరాలు, రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆసుపత్రి పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.మందుల లభ్యతపై సిబ్బందిని ప్రశ్నించిన కలెక్టర్ కు సర్పంచ్ మందుల కొరత ఉందని, డెలివరీ అనంతరం శిశువులకు టీకాల కోసం సబ్‌సెంటర్‌కు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో మాట్లాడి, శిశువులకు టీకాలు ఆసుపత్రిలోనే అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

తదుపరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి ఉపాధ్యాయులను ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్ వినియోగంపై ప్రశ్నించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేస్తూ అక్షయపాత్ర మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలన్న నిర్ణయాన్ని అమలు చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడగా భోజనం నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేయడంతో వెంటనే మెరుగులు దిద్దాలని అధికారులను ఆదేశించారు. చివరగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి పెండింగ్ ఫైళ్లపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో కోయిలకొండ తహసీల్దార్ రాజా గణేష్, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ఎంబీసీ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లకు విస్తృత ప్రచారం

## – దేవరకద్రలో పాఠశాలల సందర్శన...
## – కోర్సులపై విద్యార్థులకు అవగాహన



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్ నగర్ పట్టణం లో ఉన్న ఎంబీసీ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేయడానికి కళాశాల యాజమాన్యం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను చేపట్టింది. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ తిమోతి ఆధ్వర్యంలో టిటస్ రాజేందర్, వాల్టర్‌సన్ కలిసి గురువారం దేవరకద్ర పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలను సందర్శించారు.

ఈ సందర్భంగా పదవ తరగతి పూర్తి చేస్తున్న విద్యార్థులను కలుసుకుని ఎంబీసీ జూనియర్ కళాశాలలో అందుబాటులో ఉన్న వివిధ కోర్సులు, సౌకర్యాలపై వివరించారు. ఇంటర్‌మీడియట్‌లో అందించే ఎంఈసీ, బైపీసీ, సీఈసీ తదితర గ్రూపులతో పాటు నాణ్యమైన బోధన, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఆధునిక ల్యాబ్‌లు, క్రమశిక్షణాత్మక విద్యా వాతావరణం వంటి అంశాలను తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కెరీర్ మార్గదర్శకత్వం, ప్రత్యేక కోచింగ్, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని వివరించారు. తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య అందించడమే కళాశాల లక్ష్యమని పేర్కొన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థులను ఎంబీసీ జూనియర్ కళాశాలలో చేరేలా ప్రోత్సహించాలని కోరారు. కళాశాలలో అందిస్తున్న విద్యా ప్రమాణాలు, ఫలితాల శాతం, గత విద్యార్థుల విజయాలను వివరించగా ఉపాధ్యాయులు సానుకూలంగా స్పందించారు.

ఈ ప్రచార కార్యక్రమం ద్వారా మరింత మంది విద్యార్థులు కళాశాలలో చేరే అవకాశం ఉందని యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్, ఉప సర్పంచ్

**చిన్నంబావి, జనవరి 5(ప్రజాజ్యోతి):**
చిన్నంబావి మండలంలోని అమ్మాయి పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంపై గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్, ఉప సర్పంచ్ మాధవి మాధవరెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ.నిర్వహించారు.పాఠశాలలోని వంటగది, భోజన నాణ్యత, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, పరిశుభ్రత తదితర అంశాలను వారు పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? పిల్లల ఆరోగ్య భద్రతకు చర్యలు తీసుకుంటున్నారా? అనే విషయాలపై ఉపాధ్యాయులను ప్రశ్నించారు.ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించారు. పిల్లలకు రుచికరంగా, పోషకాహారం కలిగిన భోజనం అందించాలని, వంటశాల పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా తెలుగు పండిత ఉపాధ్యాయులు లేరని విద్యార్థులు విన్నవించగా, ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని సర్పంచ్ భరోసా ఇచ్చారు.ఈ తనిఖీలో వార్డు సభ్యులు సత్యరెడ్డి, వెంకటేష్, శివ, సుకుమార్, డబ్బా నరసింహ, కవీందర్, దర్గయ్య, అల్లెన, పాషా,ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# 30వ డివిజన్‌లో బీఎస్పీ జోరు

## – ఖాజా బీకి పెరుగుతున్న మద్దతు
## ఏనుగు గుర్తుకు ఓటేయాలని ఇంటింటి ప్రచారం



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 5 : ( ప్రజా జ్యోతి )**
మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్‌లో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఎన్నికల ప్రచారం వేగం పుంజుకుంది. పార్టీ అభ్యర్థి ఖాజా బీ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కలుసుకుంటూ మద్దతు కోరుతున్నారు. ఈ ప్రచారంలో ఆమె కుమారుడు జబ్బార్ కూడా పాల్గొని ప్రజలను నేరుగా సంప్రదిస్తున్నారు.డివిజన్‌లోని పలు కాలనీలు, వీధుల్లో తిరుగుతూ ఖాజా బీ, జబ్బార్‌లు బీఎస్పీ ఆశయాలు, విధానాలను ప్రజలకు వివరిస్తున్నారు. పేదలు, దళితులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం బీఎస్పీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. స్థానిక సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలపై ప్రజలు వ్యక్తం చేసిన ఇబ్బందులను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీఎస్పీ గుర్తైన 'ఏనుగు' గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని కోరారు. అవకాశం ఇస్తే 30వ డివిజన్‌ను అభివృద్ధి దిశగా తీసుకెళ్లి ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇంటింటి ప్రచారానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని, పార్టీకి మద్దతు రోజురోజుకు పెరుగుతోందని బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పేద ప్రజల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## కల్వకుర్తి అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి
## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):**
కల్వకుర్తి అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల్లో భాగంగా గురువారం కల్వకుర్తి మున్సిపాలిటీలోని 13, 14, 15 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా టిపిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కలిసి చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి ఓటర్లు మోసపోవద్దని, అధికార కాంగ్రెస్ కు అండగా నిలవాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కల్వకుర్తి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఏది ఏమైనా కల్వకుర్తి మున్సిపల్ పీఠాన్ని కైవసంచేసుకుంటామని ఎమ్మెల్యే నారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తాండ్ర సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి, అభ్యర్థులు బృంగి ఆనంద్ కుమార్, కొలుకుల హైమావతి శ్రీనివాసులు, కుడుముల అస్మిత చంద్రకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, జమ్ముల శ్రీకాంత్, ఖలీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# హక్కుల కోసం గ్రామ పంచాయతీ కార్మికుల పోరాటం

**-గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ సమ్మె నోటీస్ ఎంపీడీవో సిబ్బందికి వినతి పత్రం**

**చిన్నంబావి,ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి)**

ఈ నెల 12వ తేదీన జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ గ్రామ పంచాయతీ సిబ్బంది గురువారం చిన్నంబావి మండల ఎంపీడీఓ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.గ్రామపంచాయతీ సిబ్బంది బకాయిలు వేతనాలు వెంటనే చెల్లించాలని, వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, గ్రామ పంచాయతీ సిబ్బందిని 2 వ పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలని, ఇందుకు జీవో నెంబర్ 51ను సవరించాలని కోరారు.మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరీలను కొనసాగించాలని, కరోబార్ బిల్ కలెక్టర్లను సాయక కార్యదర్శులుగా నియమించాలని, అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు కల్పించాలని తెలిపారు.పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని,వేతనాలు పెంచాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఆన్లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లు నమోదు చేసి వేతనాలు చెల్లించాలని, పంచాయతీల అవసరాల మేరకు కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు.కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు కేటాయించాలని, అనారోగ్యంతో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు



ఉద్యోగం ఇవ్వాలని, మరణించిన కార్మికుని అంత్యక్రియలకు ఇస్తున్న రూ.10,000ను రూ.20,000కు పెంచాలని, ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు ప్రసాద్, రామకృష్ణ, అభిశావళి,గోవిందమ్మ, వాటర్ మాన్ ఎల్లయ్య, రాజు,ఆక్తార్,పాషా పద్మ,బాల'పేరు,బాలకృష్ణ రాజేశ్వరి బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

## గద్వాలలో కారు జోరు మున్సిపల్ ఎన్నికల ప్రచారం



**గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 05:**

గద్వాల పట్టణంలోని 10వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చాంద్ బీ కి మద్దతుగా ఇంటింటా తిరిగి ప్రచారం చేసిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు,మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ..చాంద్ బీ కారు గుర్తు పై ఓటు వేసి, వేయించి భారీ మెజారిటీతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి అని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, జి.రాఘవేంద్ర రెడ్డి, బీచుపల్లి,కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరణకు భూమి పూజ చేసిన సర్పంచ్ తిరుపతమ్మ



**కల్వకుర్తి,ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):**

ఊరుకొండ మండల పరిధిలోని బొమ్మ రాసిపల్లి గ్రామంలో గురువారం చత్రపతి శివాజీ విగ్రహానికి గ్రామ సర్పంచ్ తిరుపతమ్మ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికీ నిరంతరం కృషి చేస్తానన్నారు. గ్రామ యువకుల కోరిక మేరకే విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు మణికంఠ, గ్రామ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి గల్లీకి అభివృద్ధి.. ప్రతి గడపకు ప్రజాపాలన

**- ఇంటింటి ప్రచారంలో ప్రసన్న ఆనంద్ గౌడ్ కు ప్రజల ఆత్మీయ స్వాగతం**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**

ప్రజాదరణ కలిగిన ప్రజాపాలనతో 49 వ వార్డు లో ప్రతి గల్లీని, ప్రతి వీధిని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ప్రసన్న ఆనంద్ గౌడ్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురు వారం నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను వ్యక్తిగతంగా పలకరించడంతో ప్రచారం ఆత్మీయ వాతావరణంలో సాగింది.వార్డులోని ప్రధాన వీధులు, కాలనీలు, గల్లీల్లో పర్యటిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రహదారులు, కాలువలు, వీధిదీపాలు, పారిశుధ్యం వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ అభివృద్ధి కార్యక్రమాలపై తమ కార్యాచరణను వివరించారు. ఈ సందర్భంగా ప్రసన్న మాట్లాడుతూ, "ప్రతి గడపలో ఆత్మీయ పలకరింపు.. ప్రతి కంటిలో కనిపించే నమ్మకమే నా బలం. ప్రజాపాలన అంటే కేవలం మాటలు కాదు, ప్రతి వీధిని, ప్రతి గల్లీని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత.



సాయంత్రం వేళ సాగిన ఈ ఇంటింటి ప్రచారంలో ప్రజలు చూపిస్తున్న ప్రేమాభిమానాలు వెలకట్టలేనివి" అని పేర్కొన్నారు. స్థానిక మహిళలు, యువత, వృద్ధులు ఆయనకు స్వాగతం పలికి తమ సమస్యలను వివరించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ప్రచారంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ల దీవెనలే మనకు శ్రీరామరక్ష

**బాకీ కార్డును వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టండి**

**కల్వకుర్తి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరాలి**

**తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

**కల్వకుర్తి, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి):**

బాకీ కార్డును వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని 2, 3, వార్డుల్లో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు రాధిక ఎడమ సత్యం, సువర్ణ దేవేందర్ నాయక్, రాముల నాయక్, ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్లే మనకు శ్రీరామరక్ష అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు ప్రతి వర్గానికి న్యాయం చేసే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసే కల్వకుర్తి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, వార్డు సభ్యులు నరేష్, రమేష్ డిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల ముందస్తు భద్రత

**- జిల్లావ్యాప్తంగా పోలీసుల ఫ్లాగ్ మార్చ్‌లు**

**- భయభ్రాంతులు లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**

**- అదనపు ఎస్పీ రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 05 (ప్రజా జ్యోతి బ్యూరో ) :**

మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ అప్రమత్తమైంది. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని పలు పట్టణాలు, మున్సిపాలిటీలలో పోలీసులు భారీగా ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలను కట్టుదిట్టం చేసి ప్రజల్లో భరోసా కల్పించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు.

భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం ఆధ్వర్యంలో టౌన్‌లో విస్తృతంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, భయభ్రాంతులు లేని వాతావరణంలో ఓటింగ్ జరిగేలా పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపట్టిందన్నారు. ఎవరైనా బెదిరింపులు, ప్రలోభాలకు పాల్పడినా వాటికి లోనుకాకుండా ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ రమణారెడ్డి, సీఐ రామకృష్ణ, ఎస్సై చంద్రశేఖర్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ఇక మహబూబ్‌నగర్ టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మరో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛాయుతంగా ఓటు వేయాలని, శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్ ఉద్దీన్, రూరల్ సీఐ గాంధీ నాయక్, ఎస్సై విజయ్ కుమార్‌తో పాటు ఇరు స్టేషన్‌ల సిబ్బంది పాల్గొన్నారు.జిల్లావ్యాప్తంగా పోలీసులు నిర్వహిస్తున్న ఫ్లాగ్ మార్చ్‌లతో ఓటర్లలో భద్రతా భావన పెరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పోలీసు శాఖ సమగ్ర చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

